1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

శనివారం | ఏప్రిల్ 27, 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన కూడెల్లి బాలరాజ్ తండ్రి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా.. బాధిత కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నదని సమాచారం అందించిన వెంటనే నారెడ్డి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు నారెడ్డి మోహన్‌రెడ్డి, కామారెడ్డి నియోజకవర్గ రామారెడ్డి కాంగ్రెస్ మండల ఇంచార్జ్ అధ్యక్షుడు మద్దికుంట నర్సాగౌడ్ స్పందించి మోహన్‌రెడ్డి బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం, రూ.2వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. నర్సాగౌడ్ రూ.3000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, బాధిత కుటుంబం మోహన్‌రెడ్డికి, నర్సాగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్వామి గౌడ్, గంగారెడ్డి, మద్దికుంట దయానంద్, ఎల్లం, నిమిలే రాజు, తలారి నర్సింలు తదితరులున్నారు.

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులకు స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ



వ్యయ పరిశీలకులుకి స్వాగతం పలుకుతున్న కలెక్టర్, ఎస్పీ

నవతెలంగాణ-కామారెడ్డి

శుక్రవారం జిల్లాకు వచ్చిన జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ వ్యయ పరిశీలకులు మోతిలాల్ షెటే, (ఐ.ఆర్.ఎస్.2014) మోతిలాల్ షేటెను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లు, వ్యయ నిర్వహణ కమిటీ, సహాయ వ్యయ పరిశీలకుల నియామకం, వ్యయ మానిటరింగ్ చేస్తున్న తీరుపై వారికి వివరించారు.

10 నామినేషన్ల తిరస్కరణ

- రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో 18 నామినేషన్లు తిరస్కరణ
- రిటర్నింగ్ అధికారి, క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి దాఖలైన నామినేషన్లను కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ శుక్రవారం స్క్రూటినీ జరిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో అభ్యర్థులు, వారి ప్రతినిధుల ముందర రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా 10 మంది అభ్యర్థులు సమర్పించిన అన్ని సెట్ల నామినేషన్లు వివిధ కారణాల వల్ల తిరస్కరణకు గురయ్యాయని కలెక్టర్ వివరించారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి 42 మంది అభ్యర్థులు 90 నామినేషన్లు దాఖలు చేయగా, స్క్రూటినీలో 10 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయని తెలిపారు. 32 మంది అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే చెల్లుబాటు అయ్యాయని అన్నారు. అఫిడవిట్ సమర్పించకపోవడం, సక్రమంగా లేకపోవడం, నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయకపోవడం, ప్రతిపాదకుల వివరాలు పొందుపర్చకపోవడం వంటి కారణాల వల్ల పది నామినేషన్లు తిరస్కరించబడ్డాయని అన్నారు. ఈ మేరకు ఒక్కో అభ్యర్థి వారీగా నామినేషన్ పత్రాలను వారి సమక్షంలోనే పరిశీలిస్తూ, తిరస్కరణకు గురైన నామినేషన్లు ఎందుకు తిరస్కరించబడ్డాయనే వివరాలను స్వయంగా కలెక్టర్ అభ్యర్థులకు వెల్లడించారు. నామినేషన్లు తిరస్కరణకు గురైన వాటిలో మిర్యాల్‌కర్ జయప్రకాశ్, పోతు అశోక్, మొహమ్మద్ జమీల్, ఎం.డీ.షాహెద్ ఖాన్, కొండూరు గంగాధర్, పానిగంటి రజితావాణి, చెంచుల అశోక్, బేగరి పోశం, మీసాల శ్రీనివాస్ రావు, వి.మహాతేజ అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాలేదని కలెక్టర్ తెలిపారు. స్క్రూటినీ ప్రక్రియలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

జహీరాబాద్ లోక్‌సభ అభ్యర్థుల నామినేషన్లలో 14 మంది అభ్యర్థులు, 18 నామినేషన్లు తిరస్కరణ..

కామారెడ్డి : జహీరాబాద్ లోక్‌సభ అభ్యర్థుల నామినేషన్లలో 14 మంది అభ్యర్థులు, 18 నామినేషన్‌లను తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ నెల 18 నుంచి 25 వరకు స్వీకరించిన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 40 మంది అభ్యర్థులు, 68 సెట్లు వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించినట్లు ఆమె తెలిపారు.

ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం శుక్రవారం జహీరాబాద్ పార్లమెంట్ సాధారణ ఎన్నికల పరిశీలకుల గోపాల్ జి.తివారి ఐఏఎస్ సమక్షంలో నిర్వహించిన అభ్యర్థుల నామినేషన్ల పరిశీలనలో 14 మంది అభ్యర్థులు, 18 నామినేషన్‌లు తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రెయినీ కలెక్టర్ మనోజ్, అభ్యర్థులు పాల్గొన్నారు.

ధాన్యం తడవకుండా టార్ఫాలిన్లు కప్పి ఉంచాలి

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్

నవతెలంగాణ-కామారెడ్డి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

అకాల వర్షాలు కురిస్తే రైతులు ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పుకోవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి, లింగాయపల్లి, రాజంపేట్ మండలం పొందుర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలతో మాట్లాడుతూ.. రైతులకు సరిపడా టార్పాలిన్లను అందించాలని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు. కేంద్రాల్లో తాగునీరు, నీడ వసతి కల్పించాలని తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి సహకార సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని చెప్పారు. జిల్లాలో 350 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటివరకు 290 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 17,810 మంది రైతుల నుంచి 1,09,489 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యం విలువ రూ.241.21 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు వివరించారు. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.124.39 కోట్ల రూపాయలు జమ చేసినట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ వెల్లడించారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మల్లికార్జున బాబు, జిల్లా ఇంచార్జ్ పౌరసరఫరాల మేనేజర్ నిత్యానంద్, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్లు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు, రైతులు పాల్గొన్నారు.

మహిళలు మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దు



సమావేశంలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-లింగంపేట్

మహిళలు మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళొద్దని ఐఎస్ఆర్‌డి సంస్థ ప్రధాన కార్యదర్శి రాజేందర్ మహిళలకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథం కార్యాలయంలో ఇన్స్‌పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణ, సామాజిక మాధ్యమాల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగం, యువత ప్రజలు, సైబర్ నేరాలు, మానసిక ఆరోగ్యం అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి అమృత రాజేందర్ మాట్లాడుతూ.. ఒకప్పుడు మహా నగరాలకు, పట్టణాలకు పరిమితమైన మాదక ద్రవ్యాల వినియోగం నేడు గ్రామాలకు ఇంటిలోకి వచ్చిందని తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు యువత, కుటుంబ సభ్యులు తమ ఉజ్వల భవిష్యత్తును ఇబ్బందికర పరిస్థితుల్లోకి తీసుకెళ్తున్నారని తెలిపారు. ఈ వ్యసనాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, భావి భారతం ఆరోగ్య భారత దేశంగా నిర్మిద్దామని, సామజిక మాధ్యమాలు నేటి పరిస్థితులలో వినియోగం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. విద్యార్థులు తెలిసీ తెలియని వయస్సులో ఆకర్షణ, ఆనందం, వ్యామోహంలో ఉండి వారి జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారని తెలిపారు. ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడపకుండా చదువుపై దృష్టి సారించేలా చూడాలని తల్లితండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని సూచించారు. బాలికలకు సమస్యలు ఎదురైతే ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల నుంచి ఓటీపీలు చెప్పడం గానీ లింక్‌లు గానీ ఓపెన్ చేయడం చేయకూడదని, అలా చేయడం వల్ల మన బ్యాంక్ అకౌంట్‌లో ఉన్న నగదు తస్కరించే అవకాశాలున్నాయని వివరించారు. సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం ఫోన్‌లో ఎవరైనా వేధించినా, అసభ్యంగా ప్రవర్తించిన, మెసేజ్‌లు పంపినా సైబర్‌క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేయాలని, బాల్య వివాహాలు జరిగిన తెలిసిన, బాల కార్మికులు కనిపించిన 1098, మహిళలపై వేధింపులు జరిగితే 181 టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేయాలని తెలిపారు. డి.పి.యం రమేష్‌బాబు, ఏపీఎం చామంతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పిల్లలపై ప్రత్యేక సమయం కేటాయించి వారి కదళికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారిని సరైన మార్గంలో వెళ్ళేలా ప్రతి ఒక్కరూ చూడాలని కుటుంబంలో కొంత సమయం పిల్లలతో గడిపి వారి శ్రేయస్సు గురించి ఆలోచించాలని ఏమైనా సమస్యలు, ఇబ్బందులుంటే ప్రతినిధులకు తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో సమాఖ్య మండలాధ్యక్షురాలు జి.సులోచన, డిపిఎం రమేష్ బాబు, ఎపీఎం చామంతి శ్రీనివాస్, సిసిలు, ఐఎస్ఆర్‌డి వాలంటీర్ సంతోష్, వివిధ గ్రామా సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

బిజ్జల్‌వాడిలో అంబేద్కర్ జయంతి వారోత్సవాలు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని బిజ్జల్‌వాడి గ్రామంలో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ జయంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో దళిత యువకులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గౌళే యాదు, గ్రామస్తులు, దళిత నాయకులు తదితరులప పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

- కమ్మర్‌పల్లిలో విషాదఛాయలు
- మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు
- అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు పూర్తి

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్/కమ్మర్‌పల్లి



కమ్మర్‌పల్లి : బోల్తాపడ్డ డీసీఎం వ్యాను



రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు





శ్యాంసుందర్, వసంత (ఫైల్)

నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్లారం అడవి ప్రాంతం కొత్తపేట శివారులో గురువారం అర్ధరాత్రి డీసీఎం వ్యాన్ బోల్తా పడిన ఘటనలో కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన ఇద్దరు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఈ ప్రమాదంలో మరో 15మంది గాయపడగా వారిని జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి బాధితుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల కేంద్రానికి చెందిన బంధువుల శుభకార్యం నిమిత్తం వర్ని మండలం బడాపహాడ్‌కు 30మందితో కలిసి గురువారం రాత్రి డీసీఎం వ్యాన్‌లో బయలుదేరారు. రాత్రి 11గంటల సమయంలో నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం అటవీ ప్రాంతం దాటిన తర్వాత కొత్తపేట శివారులో డీసీఎం వ్యాన్‌బోల్తా పడింది. ఈ ఘటనలో వ్యాన్ క్యాబిన్‌లో కూర్చున్న రెంజర్ల శ్యాంసుందర్ (38) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో 16 మంది గాయపడ్డారు. వీరిని అంబులెన్స్‌ల్లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా రెంజర్ల వసంత (30) అనే మహిళ మృతి చెందారు. గాయపడ్డ 15మందిలో కొందరు క్షతగాత్రులకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇందులో తీవ్రంగా గాయపడ్డ వారిని మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోనే ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. గాయపడ్డ వారిలో చిన్నారులు, మహిళలు ఎక్కువమంది ఉన్నారు. వీరంతా కమ్మర్‌పల్లికి చెందిన వారే. ఘటనలో మృతి చెందిన వారి మృతదేహాలను జిల్లాకేంద్ర ఆస్పత్రిలో పోస్టుమార్టం పూర్తయ్యాక శుక్రవారం మధ్యాహ్నం కమ్మర్‌పల్లికి తీసుకువచ్చారు. అనంతరం ఇరువురి కుటుంబ సభ్యుల, వేలాదిగా తరలివచ్చిన ప్రజల అశ్రునయనాల మధ్య ఒకేసారి మృతులు ఇద్దరికి వేరువేరుగా అంత్యక్రియలు నిర్వహించారు. ఒకే ప్రమాదంలో రెండు కుటుంబాలకు సంబంధించిన ఇద్దరు ఒకేసారి మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని నింపింది. అంత్యక్రియలో పాల్గొనేందుకు వేలాదిగా ప్రజలు, మహిళలు తరలి రావడంతో కమ్మర్‌పల్లి జనసంద్రంగా మారింది. ఈ ఘటనలో మృతి చెందిన రెంజర్ల శ్యాంసుందర్‌కు భార్య భారతి, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతురాలు రెంజర్ల వసంతకు భర్త నర్సారెడ్డి, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంపై ఎమ్మెల్యే దిగ్భ్రాంతి..



బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వేముల

మండల కేంద్రం నుంచి బడాపహాడ్‌కు వెళ్తుండగా గురువారం అర్ధరాత్రి మల్లారం అటవీ ప్రాంతం కొత్తపేట శివారులో డీసీఎం వ్యాను బోల్తా పడడం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదంపై బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను ఆయన పరామర్శించారు. చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. చనిపోయిన వారికి తొందరగా పోస్టుమార్టం చేయాలని సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. చికిత్స పొందుతున్న బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం స్పందించి చనిపోయిన వారికి ఆర్థిక సహాయంతో పాటు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వేముల అన్నారు. ఆయన వెంట ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, కమ్మర్‌పల్లి మాజీ సర్పంచ్ గడ్డం స్వామీ, నాయకులు, తదితరులు ఉన్నారు.

మేడే వేడుకలకు అంతరాయం లేకుండా చూడాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే కార్యక్రమాలకు అంతరాయం కలగకుండా చూడా లని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు అడిషనల్ కలెక్టర్‌కు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం "మే డే" సందర్భంగా జిల్లాలో జరిగే విధంగా 2019 మేడే కార్యక్రమాలకు జిల్లా ఎన్నికల ఎలక్షన్ కోడ్ సందర్భంగా అంతరాయం కలగకుండా జిల్లా కలెక్టర్, స్థానిక ప్రభుత్వాధికారులు తగిన సూచనలు చేసి 2024 మే డే కార్యక్రమాలకు తమ రు సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం 'మేడే' ప్రతి ఏటా కార్మికులు ఉద్యోగులు జరుపుకునే హక్కుల దినమని, ఈ సంద ర్భంగా పతాక ఆవిష్కరణలు సభలో ప్రదర్శనలు, కళారూపాలు తదితర కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. రాజకీయ అను బంధాలతో నిమిత్తం లేకుండా అన్ని కార్మిక సంఘా లు నిర్వహించే కార్యక్రమమని, గతంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల సందర్భంలోనూ ఎన్నికల ఉన్న సందర్భాలలో కూడా మేడే వంటి ప్రత్యేక కార్యక్ర మాన్ని అనుమతి లిచ్చారని తెలిపారు. కావున పార్లమెంట్ ఎన్నికల కోడ్ పేరుతో జిల్లాలో "మే డే" 2024 కార్యక్రమాలకు అంతరాయం కలగకుండా జిల్లా కలెక్టర్ స్థానిక ప్రభుత్వా అధికారులకు తగిన సూచనలు చెయ్యాలని కోరారు.

ఇంటర్‌లో ఆర్యభట్ట విద్యార్థుల ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న యాజమాన్యం

నవతెలంగాణ-కామారెడ్డి

ఇంటర్ ఫలితాలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచారని కళాశాల కరస్పాండెంట్ గురువేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ రెండవ సంవత్సరంలో తమ కళాశాల విద్యార్థులు యు.హరిప్రసాద్ 984, వై.సాత్విక 983, కె.అవినాష్‌గౌడ్ 982, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని, మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గానూ.. ముగ్గురు విద్యార్థులు హరిదీప్ 463, వి.హారిక 463, ఇద్దరు విద్యార్థులు 462, ముగ్గురు విద్యార్థులు 461 మార్కులు సాధించి తమ కళాశాల పేరు రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా చేశారన్నారు. తమ కళాశాలలోని 56 మంది విద్యార్థులు 450 మార్కులకు పైగా సాధించారన్నారు. గురువారం వారికి కళాశాల కరస్పాండెంట్ గురువేందర్‌రెడ్డి కళాశాలలో స్వీట్లు తినిపించి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. వారి పిల్లల కృషికి తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హనుమంత్ రావు, అధ్యాపకులు రమేష్, స్వామి, రవి, సురేష్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

ఎస్ఎన్‌పురం పల్లెప్రకృతివనం వద్ద భారీ మంటలు



మంటలార్పుతున్న దృశ్యం

నవతెలంగాణ-వర్ని

వర్ని మండల కేంద్రంలో గల ఎస్ఎన్‌పురం గ్రామపంచాయతీ బస్టాండ్ ప్రాంగణం వద్ద గల పల్లె ప్రకృతి వనం పక్కన ఒకేసారి భారీ మంటలు చెలరేగాయి. బాన్సువాడ నుంచి నిజామాబాద్ బోధన్ వైపు వచ్చే రహదారిని ఆనుకొని గడ్డి భారీగా కాలిపోవడంతో ప్రమాద ఘటన జరగకుండా ముందస్తుగా గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి వెంటనే భారీ మంటలను ట్యాంకర్ నీటి ద్వారా ఆర్పి వేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన కూడెల్లి బాలరాజ్ తండ్రి నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నదని సమాచారం అందించిన వెంటనే నారెడ్డి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు నారెడ్డి మోహన్‌రెడ్డి స్పందించి, బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం, రూ.2000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, బాధిత కుటుంబం మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మద్దికుంట దయానంద్, ఎల్లం, నిమిలే రాజు, తలారి నర్సింలు తదితరులున్నారు.

కుళ్లిపోయిన కూరగాయలతో భోజనం

- తమ ఆరోగ్యాలతో చెలగాటమాడుతుండ్రు
- ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థుల నిరసన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



కుళ్లిపోయిన కూరగాయలు



నిరసన తెలుపుతున్న హాస్టల్ విద్యార్థులు

కుళ్లిపోయిన కూరగాయలతో భోజనం ఏర్పాటు చేస్తున్నారని నిజామాబాద్ నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఎస్సీ బాలుర సంక్షేమ హాస్టల్ విద్యార్థులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ హాస్టల్లో నాణ్యమైన భోజనం అందించలేకపోవడంతో పాటు కుళ్లిపోయిన, ముదిగిపోయిన కూరగాయలతో వంట చేస్తూ తమ ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని హాస్టల్ విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా ఇదే తంతు కొనసాగుతున్నప్పటికీ జిల్లా యంత్రాంగం ఇక్కడే ఉన్నపటికీ అధికారులలో, హాస్టల్ వార్డెన్లలో ఏమాత్రం చలనం రావడం లేదని అన్నారు. పైగా 'ఇష్టముంటే తినండి.. లేకపోతే బయటకు వెళ్లి తినండి' అని ఉచిత సలహాలు ఇస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ హాస్టల్ విద్యార్థులు ముదిగిపోయిన కూరగాయలను తీసుకువచ్చి నిరసన చేపట్టారు. గంట వరకు విద్యార్థులు ధర్నా చౌక్‌లోనే బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు నిరసన నిలిపివేయాలని హాస్టల్ విద్యార్థులకు కోరడంతో పోలీసులకు, విద్యార్థులకు మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. అయితే ఇదే హాస్టల్‌ను స్థానిక అర్బన్ ఎమ్మెల్యే కొద్ది రోజుల క్రితం సందర్శించినప్పుడు అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని అధికారుల్లో మార్పు రావాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించినా ఇప్పటికీ ఎటువంటి మార్పు లేకపోవడం గమనార్హం.

ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష

● మద్యం సేవించి వాహనం నడిపినందుకు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తుండగా మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరికీ జైలు శిక్ష విధించినట్లు ఎస్సై సుదీర్ రావు శుక్రవారం తెలిపారు. గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేస్తుండగా గుత్పతాండ గ్రామానికి చెందిన ఇస్లావత్ నరేష్, మాణిక్ బండార్ గ్రామానికి చెందిన మగ్గిడి ప్రకాష్ మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు.

వీరిద్దరిని శుక్రవారం మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ఇద్దరికీ కూడా రెండు రోజుల జైలు శిక్ష విధించారాన్నారు.

జేఈఈ మెయిన్‌లో మెరిసిన ఆర్మూర్ విద్యార్థి



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని రామ్‌నగర్ కాలనీకి చెందిన ఇల్లెందుల ఆర్యన్ జేఈఈ మెయిన్స్‌లో 99.275 పర్సంటేజ్ సాధించాడు. ఈ విద్యార్థి హైదరాబాదులోని నారాయణ కళాశాలలో ద్వితీయ సంవత్సరం పూర్తి చేశాడు. వీళ్ళ తల్లిదండ్రులు ఇల్లందుల నరేష్ గోల్డ్ స్మిత్, తల్లి గీత మగ్గిడి పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు హరిత పిఈటి మధు ఉపాధ్యాయ బృందం విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి ఆర్యన్ మాట్లాడుతూ.. తన లక్ష్యం ఐఐటిలో సీటు సంపాదించడం అని తెలిపాడు.

ఓపెన్ పరీక్షల విధుల్లో ఉపాధ్యాయుడి తొలగింపు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ బాలుర ఉన్నత పాఠశాలలో ఓపెన్ పరీక్షల విధుల్లో ఒక ఉపాధ్యాయున్ని తొలగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ శుక్రవారం తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలోని ఓ గ్రామంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఈయనపై గతంలో సైతం పలు అవినీతి ఆరోపణలు వచ్చినట్టు సమాచారం. దీంతో పలువురి ఫిర్యాదుల మేరకు విధుల నుంచి తొలగించినట్లు తెలిసింది.

ఈఏపిసెట్ ఆన్‌లైన్ పరీక్ష

● ఎస్ఎఫ్ఐ



మాట్లాడుతున్న విగ్నేష్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈ నెల 29న ఈఏపిసెట్ ఆన్‌లైన్ పరీక్షను నిర్వహిస్తున్నామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 29న మధ్యాహ్నం నిశిత డిగ్రీ కళాశాలలో ఈఏపీసెట్, ఎంసెట్, నీట్, సిబిటి ఆన్‌లైన్ పరీక్షను నిర్వహిస్తామని, ఐఐటీ చుక్కా రామయ్య ప్రోత్సాహంతో పరీక్షను రాష్ట్రమంతటా నిర్వహిస్తున్నామని అందుకు విద్యార్థులు హజరు కావాలని అన్నారు. ఈ పరీక్షలు విద్యార్థుల్లోని భయాన్ని పోగొట్టడం కోసం వారిలో ఉన్న సృజనాత్మకతను బయటకు తీయడం కోసం ఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందని అన్నారు. నీట్ పరీక్ష ఈనెల 30న ఉంటుందని తెలిపారు. ఈ పరీక్షలో అత్యధిక మార్కులు కనబరిచిన వారికి బహుమతులు అందచేస్తామన్నారు. అందుకు ఆన్‌లైన్‌లో నిర్వహించే ఈఏపిసెట్ పరీక్షను విద్యార్థులందరు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. పరీక్ష రుసుం 100 రూపాయలు అని పేర్కొన్నారు. ఆన్‌లైన్ పరీక్ష రాసే విద్యార్థులు ఈ నెంబర్లకు (6302246641, 9966338910, 901093622) సాంప్రదించి ఎన్రోల్ మెంట్ చేసుకోగలరని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోషమైన మహేష్, తెలంగాణ యూనివర్సిటీ నాయకులు దినేష్, చిత్తు, రామ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని చదవాలి

● డిఐఈఓ



విద్యార్థులను అభినందిస్తున్న డీఐఈవో

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విద్యార్థులు చదువులతో పాటు సమాజాన్ని చదవాలని అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల ఒక అవగాహన వస్తుందని అదే విధంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయన నిజామాబాద్ జిల్లా డిఐఈఓ రవి కుమార్ అన్నారు. ఈనెల 21న ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 800 మంది విద్యార్థులు కు నిర్వహించిన మోడల్ ఎప్‌సెట్, నీట్ పరీక్షల్లో ప్రతిభను కనుబరిచిన విద్యార్థులకు శుక్రవారం నిజామాబాద్ డిఐఈఓ రవి కుమార్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం, నాయకుడు నవీన్, ఏఐవైఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రంజిత్, విద్యార్థులు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

నేటి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఏర్గట్ల

ఎంపీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని తాళ్ళ రాంపూర్, గుమ్మిర్యాల్ గ్రామాల్లో ఈ నెల 27 శనివారం నిర్వహించే ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి నిర్వహించబోయే ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం కోరారు. ప్రచార కార్యక్రమం తాళ్ళ రాంపూర్ గ్రామంలో సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు, గుమ్మిర్యాల్ గ్రామంలో రాత్రి 7 గంటలకు ఉంటుందని తెలిపారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యా వెలుగు

నవతెలంగాణ-ఆర్మూర్

రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో స్థానిక విద్య హైస్కూల్లో 'విద్య - వెలుగు' అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు రోటరీ అధ్యక్షులు పట్వారి గోపికృష్ణ, కార్యదర్శి తులసి కుమార్, కోశాధికారి లక్ష్మీనారాయణ శుక్రవారం తెలిపారు. దీనిలో భాగంగా పోటీ పరీక్షలకు, ఉద్యోగ పరీక్షల కోసం పోటీ పడుతున్న అభ్యర్థులకు ఉచిత వసతి కల్పిస్తున్నామని అన్నారు. ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు చదువుకునే సదుపాయం ఏర్పాటు చేస్తున్నామని, అభ్యర్థులు ఆదివారం ఉదయం 9 గంటల వరకు ఆధార్ కార్డు జిరాక్స్ సర్టిఫికెట్స్‌తో పేరు నమోదు చేసుకోవాలని రోటరీ క్లబ్, ప్రాజెక్ట్ చైర్మన్ స్పాన్సర్ ప్రవీణ్ పవార్ తెలిపారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 28 నుండి మే 30 వరకు ఉంటుందని అన్నారు. మరిన్ని వివరాలకు 9030425910 నెంబర్‌కు సంప్రదించాలని చెప్పారు.

ప్రారంభమైన వేసవి తరగతులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని బర్దిపూర్ గ్రామంలోని సిఎస్ఐ చర్చిలో వేసవి విరామం బైబిల్ తరగతులు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆసిబిటర్ ఇన్చార్జ్ జిడిసిసి సండే స్కూల్ సెక్రటరి రెవ. జి. దినాకర్ ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభించారు. 'నేను ఒక ఆశ్చర్యం' (నేను ఒక వింత) ఈ అంశం - మీద పిల్లలు టీచర్స్ బోదిస్తారన్నారు. కార్యక్రమంలో సండే స్కూల్ సూపరింటెండెంట్ జి. ఇందిర, టీచర్స్ ఎస్. ప్రతిమ, ఎస్.కృప, ఎస్.సావిత్రి, దెబోర, పాఠాలను బోధించారు. ఈ కార్యక్రమంలో 40 మంది పిల్లలు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి

● మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దాం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



మేడే పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేస్తూ 138వ మేడేను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలోని శ్రద్ధానంద్ గంజిలో శుక్రవారం యూనియన్ అధ్యక్షులు ఎం.మోహన్, ఎం.శివకు మార్ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో 10 సంవత్సరాల పాలనలో పరిశ్రమలు మూతపడి, కార్మికుల బజారునపడి, కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు కరువై, కోర్టు తీర్పు లను పక్కనపెట్టి, ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించి కార్మికుల ను కట్టు బానిసలుగా చేసే కుట్రకు ఒడిగట్టిందన్నారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య ఐక్యతను శ్రమజీవుల మధ్య ఐక్యతపై దాడి చేస్తుందన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక చట్టాల రద్దు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ స్కీం రంగాల కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని తెలిపారు. కార్మిక వర్గం ఐక్యతను విస్తృతంచేసి బలమైన కార్మిక పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణలో హమాలీ కార్మికులు మల్లేష్, రాజకుమార్, గంగాధర్, ఫెరోజ్, రాజ్‌కుమార్, జానీ, కనుకయ్య, శంకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

28న సిపిఎం విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న రమేష్‌బాబు

ఈనెల 28న నిర్వహించే సిపిఎం విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 28న జిల్లా పార్టీ కార్యాలయంలో మే 13న జరగబోయే ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థుల విజయానికి పార్టీ అనుసరించాల్సిన విధానంపై చర్చించటానికి పార్టీ కార్యకర్తల జిల్లా విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో పార్టీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ప్రజల్లో మత విద్వేషాలను రగల్చటానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి పార్టీ నాయకులు హిందూ, ముస్లింల మధ్య వైశ్యామ్యాలను పెంచటానికి తమ ప్రసంగాల్లో ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. తద్వారా రాజకీయ లబ్ధిని పొందాలని చూస్తున్నారని తెలిపారు. పది సంవత్సరాల కాలంలో తాము చేసిన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి పెరుగుతున్న ధరలను అరికట్ట లేకపోయినందున ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని అన్నారు. పేదరికంలో ప్రపంచంలోనే కిందికి నెట్టివేయబడుతున్నారని, నిరుద్యోగం పెరుగుతుందని, ఉపాధి అవకాశాలు తగ్గిపోయి ప్రజా సంపద కొద్దిమంది కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని తెలిపారు. వీటి నుండి ప్రజల దృష్టిని మరల్చటానికి బిజెపి చేస్తున్న కుయుక్తులను అడ్డుకోవాలని, అందుకు సిపిఎం పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు ఎన్నికల్లో బిజెపి వైఖరిని ఎండగట్టడానికి సన్నద్ధం చేయటంలో భాగంగా ఈ విస్తృత సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ద వెంకట్ రాములు. జిల్లా కమిటీ సభ్యులు వై. గంగాధర్ పాల్గొన్నారు.

కొలతల ఆధారంగానే కూలిడబ్బులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో బాగంగా మండలంలోని నర్సింగ్‌పూర్ గ్రామంలో 13 మంది ఉపాధి హామీ సిబ్బందితో కలిసి ఒకరోజు కులీ పనులు చేశారు. ఈ సందర్భంగా ఏపిఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధి కూలీలకు ఏరకంగా పనులు చేస్తే ఎంత మేరకు డబ్బులు వస్తాయో అవగాహన కల్పించడానికి స్వయాన ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులతో కలిసి ఒక రోజు కులి పనులు చేయగా యావరేజ్‌గా 250 రూపాయలు వచ్చాయన్నారు. కూలీలు సైతం కొలతల ఆధారంగానే పనులను ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు పూర్తి చేసుకుంటే 200వందల పైనే రోజు కూలి పడుతుందని వివరించారు.

సమాజంపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



తెలంగాణ యూనివర్సిటీ నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యూనివర్సిటీలో క్రీడా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్స కార్యక్రమం కామర్స్ అండ్ మేనేజ్మెంట్ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థుల వికాసానికి చదువుతోపాటు సమాజంలో ఉన్న అంశాలపైన కూడా అవగాహన ఉండాలని సూచించారు. యూనివర్సిటీలలో విద్యార్థుల మానసిక శారీరక వికాసానికి ఈ క్రీడా పోటీలు తోడ్పడతాయని అయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, ఆర్మూర్ మండల ప్రజాపరిషత్ చైర్మన్ పస్కా నర్సయ్య పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండి ఒక వ్యక్తి సమాజాన్ని దగ్గర నుండి పరిశీలించాలని చదువుతూ సమాజాన్ని మార్చే ప్రక్రియలు ఉద్యమాలు కీలకమని, రాజ్యాంగ రక్షణలో, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగం కావాలని, మతతత్వ ఆలోచనలను అంతం చేయాలని లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులైన యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు కొమిర శ్రీశైలం మాట్లాడుతూ.. యూనివర్సిటీలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థి సంఘం ముందు ఉంటుందని, విద్యార్థి జీవితంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలంటే విశ్వవిద్యా లయాల్లో విద్యార్థి సంఘాలను ప్రోత్సహించాలని, నిరంతరం యూనివర్సిటీ సమగ్ర అభివృద్ధికి దోహదపడే విధంగా మా భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ బాలకృష్ణ, టూట అధ్యక్షులు డాక్టర్ పున్నయ్య, యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల అధ్యక్షులు డాక్టర్ దత్తహరి, శ్రీనివాస్, యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ బిఆర్ నేత, నాయకులు సాగర్ నాయక్, రాజేందర్, మహేష్, శ్రీకాంత్, మంద నవీన్,కుశ కుమార్,రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాంకర్లకు మెడల్స్ అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్



సర్టిఫికెట్స్ అందజేస్తున్న యాజమాన్యం

పట్టణంలోని మామిడిపల్లి నలంద హైస్కూల్లో ఈ మధ్యనే ముగిసిన ఎస్ఏ-2వార్షిక పరీక్షల్లో 2023-24 విద్యా సంవత్సరం నిర్వహించిన అన్ని పరీక్షల్లో) అత్యధిక మార్కులను సాధించిన ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు నలంద యాజమాన్యం సమక్షంలో శుక్రవారం మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ముగ్గురితో పాటు ఓవరాల్ టాపర్స్ ముగ్గురిని ఎంపిక చేసి ప్రతి తరగతి నుండి ఆరుగురు విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈసందర్భంగా నలంద యాజమాన్యం మాట్లాడుతూ.. అత్యాధునిక విద్యా విధానాలను అవలంబించడంతోపాటుగా భవిష్యత్తులో విద్యార్థులు మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా రెండవ తరగతి నుండే ఒలంపియాడ్, ఐఐటీని బోధిస్తున్నామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ఎల్లవేళలా మాకు ప్రోత్సాహాన్ని అందించిన తల్లిదండ్రుల కు, విద్యార్థులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి ప్రోత్సాహమే రాబోయే రోజుల్లో కూడా అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నలంద యాజమాన్యం ప్రసాద్, సాగర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ అధ్యాపకులకు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపచేయాలి

● టూటా అధ్యక్షులు డాక్టర్ ఎ.పున్నయ్య

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(టూటా) సబ్ కమిటీ మీటింగ్ (టూటా) అధ్యక్షులు డాక్టర్ పున్నయ్య అధ్యక్షతన ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పున్నయ్య మాట్లాడుతూ యూనివర్సిటీ అధ్యాపకులకు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహన్ బాబు మాట్లాడుతూ 2014లో నియామకం అయినవారికి పదోన్నతులు కల్పించాలని పేర్కొన్నారు. కోశాధికారి డాక్టర్ ఆడికే నాగరాజు మాట్లాడుతూ ఏడో పిఆర్సి బకాయిలను వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా డాక్టర్ శిరీష బోయపాటి, డాక్టర్ నాగరాజు పాత, డాక్టర్ ప్రసన్న రాణి, డాక్టర్ జమీల్ అహ్మద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రాజేశ్వరి, సహాయ కార్యదర్శులు, డాక్టర్ బాలకిషన్, డాక్టర్ నీలిమ పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరికి వినతి పత్రాన్ని అందజేశారు.

రాష్ట్రస్థాయి ఒలింపియాడ్‌లో రాణించడం అభినందనీయం

● ధర్పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.భిక్షపతి



అభినందిస్తున్న సీఐ భిక్షపతి

నవతెలంగాణ-సిరికొండ

విద్యార్థులు పాఠశాల స్థాయి పోటీ పరీక్షల్లో పాల్గొని ప్రతిభను, సామర్థ్యాలను మెరుగు పరుచుకోవాలని, గ్రామీణ ప్రాంతంలో చదువుతూ రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్‌లో రాణించడం అభినందనీయమని ధర్పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బిక్షపతి అన్నారు. ఈ అభ్యాస్ అకాడమీ, ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సైంటిఫిక్ అప్టిట్యూడ్ టెస్ట్ (సాట్) -2023 ఒలింపియాడ్‌లో రాష్ట్ర స్థాయి టాపర్లుగా నిలిచిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థులను శుక్రవారం తన కార్యాలయంలో అభినందించారు. పాఠశాలకు చెందిన జి.దీక్షిత్, సి.హెచ్.కృతిక, జి.అద్వైత్‌రెడ్డి, యం.విష్ణు, సి.హెచ్.రిషిత్‌లకు సిఐ ప్రత్యేక జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాటాడుతూ.. ఒలింపియాడ్ లాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల సంపూర్ణ వికాసానికి దోహదపడతాయని, విషయ పరిజ్ఞానంతో పాటు జనరల్ నాలెడ్జి, సామాజిక, సాంకేతిక అవగాహనతోనే రాణించుట సాధ్యమని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో చదువు, సాంకేతిక నైపుణ్యత విద్యార్థుల విజయాలకు సోపానాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య, గంగారెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బిజెపి మతోన్మాద పార్టీలను ఓడించండి

● సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ



మాట్లాడుతున్న వేల్పూర్ భూమయ్య

నవతెలంగాణ-మోపాల్

బిజెపి మతోన్మాద పార్టీలను ఓడించాలని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు వేల్పూర్ భూమయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో ఆర్ఎస్ఎస్ బిజెపి హిందూ మతోన్మాద పార్టీని ఓడించాలని, లౌకిక పార్టీలను బలపరచండి.. రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అని తెలిపారు. బీజేపీ మోడీ ప్రభుత్వం గత 15 ఏళ్లుగా ఈ దేశ వనరులను తన ఆశ్రిత పెట్టుబడిదారులైన ఆదాని అంబానీలకు కట్టబెడుతున్నారని అన్నారు. హిందూ ముస్లిం మధ్య మతం పేరుతో రెచ్చగొడుతున్నారని తెలిపారు. కార్మిక రైతు వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని ఓడించండి రాజ్యాంగాన్ని రక్షించండి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎర్రన్న, ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు బండమీద నర్సయ్య, ఏఐకేఎంఎస్ నాయకులు అగ్గు చిన్నయ్య, పివైఎల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ ఎన్విరాన్మెంటల్ ఎకనామిక్స్' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఇంటర్నేషనల్ ఎకనామిక్స్, ఎన్విరాన్మెంటల్ ఎకనామిక్స్' పుస్తకాలను గిరిరాజ్ కళాశాలలో ప్రిన్సిపాల్ శుక్రవారం ఆవిష్కరించారు. గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల నిజామాబాద్ ఆర్థిక శాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ డి.ఆదెప్ప 'ఇంటర్నేషనల్ ఎకనామిక్స్, ఎన్విరాన్మెంటల్ ఎకనామిక్స్' పుస్తకానాన్ని రచించారు. ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ డి.ఆదెప్ప ఆర్థిక శాస్త్రంలో ఎంతో పరిశోధన చేస్తూ పది పుస్తకాలు రచించారన్నారు. వారి రచనలు ఆర్థిక శాస్త్రాన్ని చదివే విద్యార్థులకు, పరిశోధకులకు, అధ్యాపకులకు ఎంతో ఉపయోగపడతాయని చెప్తూ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వై.వేణుప్రసాద్, డాక్టర్ పద్య వరప్రసాద్, భరతరాజ్, డాక్టర్.లక్ష్మీనారాయణ, డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ ముత్యంరెడ్డి, డాక్టర్ శ్రీరాం, డాక్టర్ అంబర్ సింగ్, రమేశ్‌గాడ్, డాక్టర్ బి.ప్రభాకర్, డాక్టర్ లింగన్న, డాక్టర్ జాన్ సుకుమార్, శ్రీనివాసరెడ్డి, డాక్టర్ శ్యాంకుమార్ ఆదెప్పకు అభినందనలు తెలిపారు.

నీటి సమస్యను పరిష్కరించిన ఎంపీడీవో



నవతెలంగాణ-భిక్కనూర్

వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని గ్రామాలలో ఎక్కడ కూడా నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కార్యదర్శులకు సూచించా రు. శుక్రవారం మండలంలోని మల్లేపల్లి, భాగిర్థిపల్లి గ్రామాలలో నీటి సమస్యను గుర్తించి 4లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల ప్రకారం మంచినీటి సమస్యను పరిష్కరించనున్నట్టు తెలిపారు. గ్రామాలలో ఎక్కడ కూడా నీటిని వథా చేయవద్దని, నీరు వథాగా పోతుంటే ట్యాప్‌లను ఏర్పాటు చేసి నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుష్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు పద్మ, రామకష్ణ తదితరులున్నారు.

ఓటర్లకు స్లిప్పులు పంపిణీ

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని కొండాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారుల ఆదేశానుసారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ఓటర్ స్లిప్పులు ఇంటింటికి వెళ్లి ఓటర్లకు అందజేశారు. ఇబ్బందులు ఉంటే తమ దష్టికి తీసుకురావాలని వారు సూచించారు. ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకోవాలన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న వారు సైతం వారి ఓటర్ స్లిప్పులను సంబంధిత కార్యదర్శి వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జైల్ సింగ్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ బుర్ర సాయగౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


ఓటర్లకు స్లిప్పులు అందజేత

అక్రమదారులకే మంజీరా నది సొంతం

- ట్రాక్టర్ ఇసుక రూ.5000
- పోలీసులు నిఘా పెట్టి పట్టుకున్న ఆగని ఇసుక దందా
- పోలీస్‌స్టేషన్ నిండా ఇసుక వాహనాలు

నవతెలంగాణ-మద్నూర్

అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇండ్లు నిర్మించుకునే వారికి ఉచిత ఇసుక అనుమతులు ఇస్తామన్నది ఎక్కడో కానీ రూ.5000 ఇసుక ట్రాక్టర్ అమ్మే అక్రమదారులకే మంజీరా నది సొంతంగా కనిపిస్తోంది. అక్రమ ఇసుక రవాణాపై పోలీస్ శాఖ గట్టినిఘా పెడుతూ అప్పుడప్పుడు ట్రాక్టర్లను పట్టుకోవడం సీజ్ చేసి కేసులు నమోదు చేసినా అక్రమ ఇసుక దందా ఆగడం లేదు. ఇందుకు నిదర్శనం మూడు ట్రాక్టర్లను, ఒక బొలేరాను పోలీసులు పట్టుకున్న వాహనాలే నిదర్శనంగా చెప్పుకోవచ్చు. మంజీరా నది అక్రమ ఇసుక దారులకు అడ్డగా మారింది. సొంత పట్టలాగే రాత్రి వేళల్లో ఇసుకను తరలించి వేలాది రూపాయలకు అమ్ముకుంటూ లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు. మద్నూర్ పోలీస్‌స్టేషన్‌లో అక్రమంగా ఇసుక తరలించే పట్టుబడ్డ వాహనాలతో నిండిపోయింది.

ఎన్నిసార్లు పట్టుబడ్డ ఇసుక దందా ఆగడం లేదు. రెండు మూడు రోజులు తర్వాత మళ్లీ ఇసుక రవాణా చేపట్టడం ఆనవాయితీగా కనిపిస్తోంది. ఎందుకంటే అక్రమ ఇసుక దందా నివారించడంలో ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. మంజీరా నది ఇసుక ప్రతిరోజు మహారాష్ట్రకు తరలిస్తున్నారని ఆరోపణలు ప్రజల్లో వ్యక్తం అవుతుంది. ఇండ్లు కట్టుకునే వారికి ఒక్క ఇసుక ట్రాక్టర్ రూ.5000 చొప్పున అమ్ముతున్నారు. ఇంత పిరమా అంటే 'మేము అందరికీ మామూలు ఇవ్వవలసిందే లేదంటే ఇసుక రావడం కష్టం కాబట్టి దొంగచాటుగా తీసుకురావలసి వస్తుంది' అని అక్రమ ఇసుకదారులు ఇసుక అవసరం ఉన్న వ్యక్తులకు, అధికారులకు ఇచ్చే మామూళ్ల గురించి చెప్పడం గమనార్హం. అధిక ధరలతో అమ్మడం ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక చట్టం అమలు అయిందా లేదా అనేది ప్రజలకు తెలియని పరిస్థితి. ఉచిత ఇసుక తరలింపు గురించి రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులతో ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అక్రమ ఇసుక రవాణాపై గట్టిగా నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఇండ్ల నిర్మాణదారులకు ఇసుక లభించడం కష్టంగా మారింది. రూ.5000 అయినా 6000 అయినా ఇసుక కొనుక్కొని ఇండ్లు కట్టుకుంటున్నారు. ఇసుక రవాణా ఎలా జరుగుతుందో కానీ తెల్లవారక మునిపే ఇండ్ల ముందర ఇసుక దిబ్బలు కనిపిస్తున్నాయి. అంటే అక్రమ ఇసుక రవాణాపై ప్రభుత్వం నిఘా ఎలా ఉందో తెల్లవారేసరికి ఇసుక దిబ్బలు కనిపించడం నిదర్శనం. మూడు టాక్టర్లు పట్టుకున్న మళ్లీ ఇసుక అక్రమ రవాణా ఆగుతుంది అనడానికి నమ్మకం లేదు. ఎందుకంటే ఇసుక అక్రమంగా తరలించే వ్యక్తులు అధికారులతో కుమ్మక్కు కావడం ప్రజల్లో వినబడే చర్చలు. ఏది ఏమైనా ప్రభుత్వం ఇండ్ల నిర్మాణదారులకు ఉచిత ఇసుక తీసుకువెళ్లడానికి అనుమతులు ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని ఇండ్ల నిర్మాణదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.


ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

వాహనం ఢీ.. ఒకరి మృతి


మృతి చెందిన పరశురాములు

నవతెలంగాణ-భిక్కనూర్

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందారు. ఈ ఘటన మండలంలోని జంగంపల్లి గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబీకులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామానికి చెందిన పరశురాములు(35), జంగంపల్లి గ్రామ సమీపంలో వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రగాయాలు కావడంతో స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న బంధువులు పరుశురాములును కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో నిజామాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం తెల్లవారుజామున పరశురాములు చికిత్స పొందుతూ మరణించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.

నేడు బీఆర్ఎస్ రోడ్ షో

నవతెలంగాణ-వర్ని

బాన్సువాడ నియోజకవర్గ ఉమ్మడి మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా చేపట్టే రోడ్ షోకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు 15,000ల మందితో జరుగబోతుందని ప్రతి కార్యకర్త ఇందులో పాల్గొంటున్నారని మండల అధ్యక్షులు కలాల్ గిరి, కార్యదర్శి వెలగపూడి గోపాల్ తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టీఎస్ సీపీఎస్ఈయూ మండల అధ్యక్షులు రూపుసింగ్ మాట్లాడుతూ.. ఎండలు దంచికొడుతున్న దష్ట్యా ప్రజల దప్పిక తీర్చాలనే సదుద్దేశంతో తోటి ఉపాధ్యాయుల సహకారంతో చలివేంద్రం ప్రారంభించినట్టు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి రామకష్ణ, ఉపాధ్యక్షులు నారాయణ, సంగమేశ్వర్, మల్లికార్జున్, పిఆర్టియూ మండల అధ్యకులు నారాయణ, టిపిటీఎఫ్ ప్రధాన కార్యదర్శి గణపతి, శ్రీనివాస్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాలు


వివిధ వేషాధారణల్లో చిన్నారులు

నవతెలంగాణ-కామారెడ్డి

రోటరీ ఆధ్వర్యంలో కామారెడ్డిలోని రైల్వే స్టేషన్‌లో శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థినులచే నత్య ప్రదర్శనలు, సాంస్కతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాలుపంచుకున్న విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు పోల్ బోయిన సత్యం మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చక్కటి కళలను వెలికి తీసిన గైడ్ టీచర్‌ను అభినందించారు. మన సంస్కతిని మరువకూడదని భవిష్యత్తులో మంచి కళాకారులుగా ఎదగాలని వారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి తోరణాల సుధాకర్, సభ్యులు, సీనియర్ సభ్యులు నంగునూరు కాశీనాథం, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని సన్మానించిన మాజీ సర్పంచ్, వీడిసి కమిటీ సభ్యులు


విద్యార్థిని సన్మానిస్తున్న మాజీ సర్పంచ్, కమిటీ సభ్యులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన దండు గుల విద్యులత ఇంటర్ ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచినందుకు రాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ వీడీసీ కమిటీ విద్యార్థితోపాటు తల్లికి శుక్రవారం శాలువా కప్పి పూలదండ వేసి ఘనంగా సన్మానించారు. రాంపూర్ గ్రామంలోని నిరుపేద ఒడ్డెర బిడ్డ చదువుల తల్లి దండుగుల విజ్ఞులత ఇంటర్ ఫలితాల్లో 985/1000 మార్కులు సాధించారు. గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చారు. ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆలకుంట హన్మవ్వ కిషన్, మండల విద్యాధికారి రామస్వామి, రాంపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు, గ్రామపంచాయతీ కార్యదర్శి నగేష్‌తో పాటు వీడిసి కమిటీ సభ్యులు శాలువా కప్పి పూలదండ వేసి సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రామస్వామి మాట్లాడుతూ.. గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకొచ్చారని నిరుపేద కుటుంబమైన చదువులో పోటీపడి మార్కులు సాధించినందుకు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. గ్రామ కార్యదర్శి నగేష్, వీవో ఎళ్లవ్వ కిషన్, యదగౌడ్, సాయిలు, మహేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

విజయ సాయి హైస్కూల్లో ఘనంగా చండీయాగం


చండియాగం నిర్వహిస్తున్న పండితులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని విజయసాయి ఉన్నత పాఠశాలలో శనివారం యజ్ఞ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. సహస్ర లింగార్చన, చండియాగం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో యజ్ఞ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు చేసి ఇరవై సంవత్సరాలు గడిచిన సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కష్ణమోహన్, ఐఆర్ చక్రవర్తి దంపతులు పాల్గొన్నారు.

గ్రామాలలో సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- జుక్కల్ ఎంపిడివో శ్రీనివాస్


మాట్లాడుతున్న ఎంపిడివో శ్రీనివాస్

నవతెలంగాణ-జుక్కల్

గ్రామాలలో సమస్యలు వెంటనే పరిష్కరించాలని జుక్కల్ ఎంపిడివో శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో యాదగిరి మండలంలోని వ్యవసాయశాఖ, విద్యాశాఖ, జాతీయ ఉపాధిహామీ, మహిళ సంఘాల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయత్ రాజ్ ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏవో నవీన్ కూమార్, ఐకేపీ ఎపీఎం సత్యనారాయణ, ఎంఈవో రాములు నాయక్, ముప్పై గ్రామ పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

యువతి వివాహానికి ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న భీమ్‌రెడ్డి

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన అనురాధ యువతి వివాహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గ్రామానికి చెందిన భీమ్‌రెడ్డి పుస్తె మట్టెలు, రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనురాధ యువతికి తల్లిదండ్రులు లేకపోవడంతో తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం చేసినట్టు వివరించారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన భీమ్‌రెడ్డిని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మరు

- జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి

నవతెలంగాణ-లింగంపేట్

బిఆర్ఎస్, బిజెపి పార్టీలను ప్రజల నమ్మరని లింగంపేట్ జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి ఓటర్లకు సూచించారు. శుక్రవారం మండలంలోని లింగంపల్లి, సూరాయపల్లి, ఒంటరిపల్లి, ఒంటరిపల్లి తాండతో పాటు కోయగుండు తండాలో జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల వద్దకు ఓటర్లకు వివరించారు. గ్రామాల్లో తండాల్లో గడపగడపకు తిరుగుతూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లకు రాహుల్‌గాంధీ విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉన్న పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మోడీ బిజెపి పార్టీ, రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మరని, పది సంవత్సరాలు అధికారం ఉన్నా.. రాష్ట్రంలో కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రాన్ని కోట్ల రూపాయలు అప్పుల పాలు చేశారన్నారు. దేశంలో మోడీ రాముని పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, మతం పేరుతో గ్రామాల్లో చిచ్చుపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మోడీ హటావో దేశ్కో బచావో అనే నినాదాన్ని ప్రజలలోకి తీసుకెళ్తున్నట్లు ఏలేటి సంతోష్‌రెడ్డి తెలిపారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజల స్పందన చాలా బాగుందని ఆయన అన్నారు. కెసిఆర్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీవైస్ చైర్మన్ సిద్ధారెడ్డి, డిపిసిసి మైనార్టీ కార్యదర్శి రఫీ, మాజీ టీపీసీసీ ఉపాధ్యక్షులు ఫతియోద్దీన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ అప్రోచ్, సురాయిపల్లి మాజీ సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, లింగంపల్లి మాజీ సర్పంచ్ రాజయ్య, పోలొసింగ్, లింగంపేట్ ఉపసర్పంచ్ కొడ రవి, రవి, హేదుల్ డాక్టర్ రాజు, దత్తు ఇర్ఫాన్ పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న నాయకులు

ఘనంగా మహనీయుల జయంతి వేడుకలు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని బిటిఎస్ వద్ద గల తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో శుక్రవారం మహనీయుల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ ఆడెపు సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ ఏప్రిల్ మాసం భారతదేశంలో జన్మించిన ముగ్గురు మహానుభావుల జన్మదినం సందర్భంగా మహనీయుల జయంతిని జరుపుకుంటున్నామని, దేశ చరిత్రలో అట్టడుగు వర్గాలు, దేశ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని విద్య, విజ్ఞానం అనే ఆయుధం ద్వారా సమాజంలో మార్పు జరుగుతుందన్నారు. దేశ భవిష్యత్తు, వ్యక్తి భవిష్యత్తు మారుతుందని విద్యా వ్యవస్థ కోసం జ్యోతి బాపూరావు పులే, సావిత్రిబాయి పూలే చేసిన కృషి వల్ల మహిళల అభ్యున్నతికి ఎంతో కృషి జరిగిందని గుర్తు చేశారు. అతను రచించిన పుస్తకాలలో అత్యున్నతమైన లిగులాం గిరిలి పుస్తకం ఆదరణ పొందిందని బాబు జగ్జీవన్ రావ్ దేశ రాజకీయాలలో తన పాత్ర వెలకట్ట లేనిదని అన్నారు. ఈ సందర్భంగా దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కృషి అమూల్యమైనదని విద్యార్థులు వారి చరిత్ర చదవాలని సూచించారు. దేశానికి వారు అందించిన కానుకలు స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం ఎంతో గొప్పవని వాటిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ సుధాకర్‌గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, అధ్యాపకులు డాక్టర్ మోహన్ బాబు, ప్రతిజ్ఞ, సబిత, లలిత, హరిత, హాస్టల్ వార్డెన్ డాక్టర్ యాలాద్రి, సునీత, వైశాలి, నారాయణ, శ్రీకాంత్, నిరంజన్, ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీకాంత్, కనకయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సత్యనారాయణ

పాఠశాలకు డిజిటల్ స్మార్ట్ టీవీ అందజేత

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని మందర్న గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ అనే స్వచ్ఛంద సంస్థ నిరుపేద విద్యార్థుల సౌకర్యార్థం క్వాంటెల్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీచే నాలుగు లక్షల రూపాయల విలువగల డిజిటల్ మానిటర్ స్మార్ట్ టీవీని అందించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మధు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీని అందించడానికి, నూతన పద్ధతిలో విద్యా బోధన చేయడానికి స్మార్ట్ టీవీని అందించినట్టు తెలిపారు. నేటి కాలంలో డిజిటల్ స్మార్ట్ టీవీ ద్వారా చిత్రాలతో, పరిశోధనలతో విద్యార్థులకు విద్యాబోధన చేయడం వలన వారికి త్వరగా అర్థమవుతుందని అందుకోసం నిరుపేద విద్యార్థులకు ఈ అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సురేఖ, శైలజ గ్రామ పెద్దలు మందర్నా రవి, గోనెవార్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామానికి చెందిన పోలపల్లి ఇంద్రజ అనే వివాహిత ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అయితే మంగళ్‌పాడ్ గ్రామానికి చెందిన యువకులు, గ్రామపెద్దలు ఇంద్రజ అంత్యక్రియలకు నగదు రూ.20వేలు అందజేశారు. పూలపల్లి ఇంద్రజ కుటుంబం నిరుపేద కావడంతో గ్రామపెద్దలు కలిసి 40 వేల రూపాయల నగదును బాలిక పేరట బ్యాంకులో జమ చేశారు. యువకులు నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడం పట్ల గ్రామస్తులు వారిని అభినందించారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో తాజా మాజీ ఉపసర్పంచ్ కుంట శ్రీనివాస్, యువకులు చేపూరు శ్రీనివాస్ గౌడ్, వడ్ల గంగరాజు, బండ లింగారెడ్డి, చిట్యాల రాజేందర్, పుల్ల(కుర్మె) మహేష్, దుద్దెడ లింగగౌడ్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

సురేష్ షెట్కార్‌ను కలిసిన నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను లింగంపేట్ జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయనను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రచారాన్ని వేగవంతంగా చేపట్టాలని ఎంపీ అభ్యర్థి కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుందని వివరించారు. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. లింగంపేట్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ తీసుకురావాలని నాయకులకు సూచించారు. అనంతరం పెద్ద శంకరాపేటలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహాసభకు మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరారు. కాంగ్రెస్ అభ్యర్థిని కలిసిన వారిలో జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి, తాజా మాజీ పీర్‌సింగ్, ఎంపిటిసి దత్తు, కాంగ్రెస్ మండల నాయకులు ఫతియోద్దీన్, డాక్టర్ రాజు, హరి, సత్యం, చిన్న లక్ష్మణ్, సురేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

చేతి వృత్తుల సెల్ జిల్లా కన్వీనర్‌గా సాదరి సాగర్


నియామకపత్రం అందుకుంటున్న సాగర్

నవతెలంగాణ-నందిపేట్

చేతివృత్తుల సెల్ జిల్లా కన్వీనర్‌గా సాదరి సాగర్‌ను నియమించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తనను చేతివృత్తుల సెల్ జిల్లా కన్వీనర్‌గా నియమించినందుకు బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారికి, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

సమ్మర్ యాక్టివిటీస్ పేరుతో ఫీజుల దోపిడీ

పీడీఎస్‌యూ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సమ్మర్ లో ప్రత్యేక క్లాసుల పేరిట ఫీజుల దోపిడీ కి పాల్పడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ పాల్పడుతున్నాయని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. నగరంలోని నీలం రామచంద్రయ్య భవన్లో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సెలవులు ఇచ్చిన కానీ కొన్ని స్కూల్స్ స్కిల్స్ పేరుతో ఆటలు,పాటలు, డాన్సులు పెట్టి ఫీజులు అదనంగా తీసుకుంటున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చైతన్య విద్యాసంస్థలు అడ్మిషన్స్ చేస్తున్నారని, నిజామాబాద్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా అనేక స్కూల్స్ వెలిశాయని అన్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో పీడీఎస్‌యూ సహయ కార్యదర్శి ప్రిన్స్, నాయకులు వంశీ, దేవిక, బిందు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాసకొత్తూర్ గ్రామానికి చెందిన సామ చిన్న గంగాధర్(54) అనే రైతు కుటుంబానికి విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన రూ.5 లక్షల ఆర్థిక సహాయం చెక్కును శుక్రవారం అందజేశారు. గత సంవత్సరం నవంబర్ 13న సామ చిన్న గంగాధర్ కళ్ళంలో వడ్లు ఆరబోస్తున్న సమయంలో 11కేవీ విద్యుత్తు తీగలకు ట్రాక్టర్ తగిలి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మరణించారు. ఈ మేరకు తెలంగాణ విద్యుత్ శాఖ మృతుడి కుటుంబానికి రూ.5లక్షల ఆర్థిక సహాయంను మంజూరు చేసింది. ఆర్థిక సహాయంను మృతుడి భార్య సామ అమృతకు మోర్తాడ్ ఏడి వినోద్, ఏఈ బాల్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు పద్మ రాజేశ్వర్, మాజీ ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, మహిపాల్, డిప్యూటీ ఏఈ రమేష్, మహేష్, శ్రావణ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష తప్పిన విద్యార్థులు అధైర్య పడొద్దు :ఎస్ఐ

నవతెలంగాణ-ముప్కాల్

ఇంటర్ ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులందరికీ ముప్కాల్ ఎస్ఐ భాస్కరా చారి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులెవరు అధైర్య పడొద్దని, నిరాశకు లోనై క్షణికావేశంలో ఎటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని అన్నారు. పరీక్ష తప్పినంత మాత్రాన జీవితం కోల్పోయినట్టు కాదని, కొత్త అవకాశాలను సృష్టించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు వారి వారి పిల్లలకు మనోధైర్యాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువతదే కీలకపాత్ర అని చిన్న చిన్న కారణాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. పరీక్షల్లో తప్పి, జీవితంలో విజయం సాధించిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని హితబోధ చేశారు. ఫెయిల్ అయిన పిల్లల పట్ల తల్లిదండ్రులు కోపాన్ని చూపకుండా, వారికి భవిష్యత్తుపై భరోసాను అందించాలని కోరారు..

నేటి కార్నర్ మీటింగ్ విజయవంతం చేద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

ఎంపీ ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్‌రెడ్డి ఈ నెల 27న శనివారం సాయంత్రం ఏర్గట్ల స్తూపం వద్ద కార్నర్ మీటింగ్ నిర్వహిస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెండ్ల రాజారెడ్డి తెలిపారు. మండలకేంద్రంలో శుక్రవారం కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు బయలుదేరిన క్రీడాకారులు



నవతెలంగాణ -ఆర్మూర్

ఈనెల 28 నుండి 30 వరకు కర్ణాటక రాష్ట్రం తుంకూర్‌లో జరగనున్న 3వ జూనియర్ సౌత్ జోన్ జాతీయ ఛాంపియన్షిప్ పోటీలకు క్రీడాకారులు వెళ్లినట్టు తెలిపారు. ఈనెల 18న మెదక్ జిల్లా మనోహరాబాద్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన 3వ జూనియర్ సౌత్ జోన్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ ఎంపికల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొన్నారని జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మార్కంటి గంగా మోహన్ శుక్రవారం తెలిపారు. బాలుర విభాగంలో ఎఫ్ఎస్.సిద్ధార్థ (సత్యశోధక్ పాఠశాల సిరికొండ), ఏ తిరుపతి (మాదాపూర్), బాలికల విభాగంలో ఎస్. సౌమ్య రాణి (పందిమడుగు), జె. వైశాలి (అక్లూర్ భీంగల్), జి.సాత్విక, జి శ్రావిక,టి నేహా శ్రీ (సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి), ఎన్ వైశాలి (సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ఆర్మూర్) పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచారన్నారు. జట్టును ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, సత్యశోధక్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బి సంతోష్ పాల్గొన్నారు.

మతోన్మాద బిజెపి పార్టీని ఓడిద్దాం

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాస్

నవతెలంగాణ-ఆర్మూర్

మతోన్మాద బీజేపీ పార్టీని ఓడించి, భారత ప్రజల ఐక్యతను నిలబెడిదామనీ, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని మామిడిపల్లిలో శుక్రవారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజాస్వామ్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నేడు నగరంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని దాసు కోరారు. మోడీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల్ని మోసగించారని అన్నారు. సుస్థిర పాలన పేరుతో తనను విభేదించే పార్టీలపై కక్ష గట్టి, రాష్ట్ర ప్రభుత్వాలను కూల గొట్టడం, నిర్బంధించి జైల్లో పెట్టడం, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం ఆనవాయితీగా మారిందని ఆయన తెలిపారు. మత సమరసాన్ని దెబ్బతీసి, కష్టజీవుల మధ్య ఘర్షణ సృష్టించడం, వాస్తవాలను ప్రశ్నించకుండా ప్రజల ఆలోచన వక్రమార్గం పట్టించే కుట్ర బీజేపీ ఆర్ఎస్ఎస్‌లు చేస్తున్నాయని ఆయన తెలిపారు. దేశాన్ని అప్పుల కొంపగా మార్చడమే మాత్రమే కాకుండా ప్రజా సంపదను కార్పొరేట్ అంబానీ, ఆదానిలకు అప్ప జెప్పిందని ఆయన అన్నారు. మూడు నల్ల చట్టాలు తెచ్చి రైతుల భూముల్ని కార్పొరేట్లకు అంటగట్టే కుట్రలు చేస్తుందని తెలిపారు. కార్మికుల హక్కుల్ని హరించడానికి నాలుగు లేబర్ కోడ్లు తెచ్చిందని ఆయన తెలిపారు. సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు సూర్య శివాజీ, ఎండి కాజా, సురేష్ బాబు, ఎస్ రవి,ప్రిన్స్, లక్ష్మి, మణెమ్మ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మస్టర్ల మీద సంతకాలు లేకుండానే పేమెంట్లు

- గతేడాది నాటిన మొక్కలు మాయం
- మళ్లీ నాటాలి
- డీఆర్‌డిఓ పిడీ సాయాగౌడ్
- ఆదివారమూ మస్టర్లలో అటెండెన్స్
- ఉపాధి హామీ సామాజిక తనిఖీ వెల్లడి


సమావేశంలో మాట్లాడుతున్న పీడీ సాయాగౌడ్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల జాతీయ ఉపాధి హామీ 15వ సామాజిక తనిఖీ డిఆర్డిఓ పిడి సాయగౌడ అధ్యక్షతన నిర్వహించారు. మండలంలోని 21 గ్రామపంచాయతీలో సామాజిక తనిఖీ నిర్వహించి, ఆయా గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించ వలసి ఉండగా, ఎలక్షన్ కోడ్ ఉండడంతో గ్రామస్థాయిలో ఇన్‌హౌస్ గ్రామసభ నిర్వహించారు. శుక్రవారం మండల స్థాయిలో గ్రామపంచాయతీ వారిగా చేపట్టిన సామాజిక తనిఖీ వివరాలను రిసోర్స్ పర్సన్స్ చదివి వినిపించారు. రిసోర్స్ పర్సన్స్ కేశపల్లి గ్రామపంచాయతీలో వివరాలు చదివి వినిపించారు, 44 లక్షల 96వేల 99 రూపాయల పనులు చేయడం జరిగిందని అన్నారు. సామాజిక తనిఖీలు భాగంగా కేసుపల్లి గ్రామపంచాయతీ సెక్రెటరీ శ్రీధర్ తనఖీ చేసే స్థలానికి రాలేదని రిసోర్స్ పర్సన్స్ తెలిపారు. ఒకరోజు మాత్రమే వచ్చి ఫోటో దిగి వెళ్లిపోయారని అన్నారు. హార్టికల్చర్ రికార్డులో మొక్కలు 117 ఉండగా ఇప్పుడు పరిశీలిస్తే 112 మొక్కలే కనిపించాయని ఇంకా ఐదు మొక్కలు రీప్లేస్మెంట్ చేస్తామని ఉపాధి హామీ సిబ్బంది తెలియజేశారని చెప్పారు. 43 లక్షల రూపాయలు మస్టర్ల పైన గ్రామపంచాయతీ సెక్రెటరీ సంతకాలు నిర్లక్ష్యంతో సంతకాలు చేయలేదని రిసోర్స్ పర్సన్ తెలిపారు. మస్టర్ల పైన సెక్రెటరీ సంతకాలు లేకుండానే 43 లక్షల రూపాయలు ఉపాధి కూలీలకు పేమెంట్ చేయడం జరిగిందని తెలియజేశారు. దీనిపై స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ అశోక్ స్పందిస్తూ ప్రతి గ్రామ పంచాయతీ సెక్రెటరీ సంతకాలు చేయాలని తెలిపారు. లేనిపక్షంలో మెమో జారీ చేయవలసి ఉంటుందని అన్నారు. నర్సరీ పనుల రిజిస్టరు నిర్వహించడం లేదని రిసోర్స్ పర్సన్స్ తెలిపారు. సోమవారం చేసిన పనికి ఆదివారం మస్టర్లో హాజరు వేసి 6500 కూలీలకు పేమెంటు చేయడం జరిగిందని రిసోర్స్ పర్సన్ తెలిపారు. కేశపెల్లి గ్రామానికి చెందిన వినోద్ కుమార్ ఐదు రోజులు పనిచేస్తే నాలుగు రోజుల హాజరు వేయడంతో ఒకరోజు కూలి ఒక వంద 65 రూపాయలు నష్టపోయారని, అదే గ్రామానికి చెందిన రాజేష్ నాలుగు రోజులు పని చేస్తే ఐదు రోజులు పని చేసినట్లు డబ్బులు చెల్లించాలని రిసోర్స్ పర్సన్స్ తెలిపారు. జక్రాన్‌పల్లి గ్రామంలో ముగ్గురు కూలీలకు హాజరువద్ద వైట్నర్ పెట్టి నాలుగు వేల రూపాయల కూలి చెల్లించారని తెలిపారు. జక్రాన్‌పల్లిలో మస్టర్లో హాజరు లేకున్నా కూలీలకు 3975 రూపాయలు పేమెంట్ చేశారని అన్నారు. మస్టర్లో కూలీల సంతకాలు లేకుండా 325 పేమెంట్ చేశారని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లో 2100 మొక్కలు ఉండగా కొత్త రోడ్డు పనులు జరగడంతో 670 మొక్కలు కనిపించడం లేదని తెలిపారు. ఎంపీడీవో, ఏపీఓ సంతకాలు లేకుండా 70 వేల 960 రూపాయలు పేమెంట్ చేయడం జరిగిందని అన్నారు. మస్టర్లపై పంచాయతీ కార్యదర్శి సంతకాలు లేకుండా 32 లక్షల 75 వేల రూపాయలు కూలీలకు చెల్లించడం జరిగిందని తెలిపారు. తనిఖీ అనంతరం డి ఆర్‌డిఓ పిడీ సాయాగౌడ్ మాట్లాడుతూ మండలం మొత్తంలో ఐదు కోట్ల 44 లక్షల వరకు చేయడం జరిగిందని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతి మస్టర్‌పైన సంతకాలు చేయాలని తెలిపారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. తాగునీరు సౌకర్యం షెడ్డు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి సంవత్సరం రోజ్గార్ దివాస్ నిర్వహించాలని తెలిపారు. ఇకనుంచి ఉపాధి హామీ కూలి కోసమే పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్ కుమార్, డివివో నారాయణ, స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ అశోక్, రిసోర్స్ పర్సన్ పాండురంగ, ఏపీవో రవి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఒకే వేదికపైకి చేరిన చిన్ననాటి మిత్రులు

నవతెలంగాణ-భీంగల్‌రూరల్

20 ఏళ్ల విరామం తర్వాత పట్టణానికి చెందిన శ్రీ భారతి విద్యాలయం ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు భీంగల్ పట్టణంలోని నంది గల్లీలో గల శివ గార్డెన్స్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఈసందర్భం కోసం ఎన్నో రోజుల నుండి వేచి చూస్తున్నామని అన్నారు. చిన్నప్పటి దోస్తులతో కలిసి ఒక రోజంతా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవాలని ఎన్నో రోజుల నుంచి ఎదురు చూస్తున్నామని తెలిపారు. ఏంరా.. ఒరేయ్‌అన్న సంబోధనలతో వేదిక వేడుకగా మారింది. 2004-05 విద్యార్థులు అప్పట్లో వారికి విద్యాబోధన నేర్పిన గురువులను ఆత్మీయంగా సత్కరించుకున్నారు. బద్రి జలజ, అభిసింగ్ సంగీత, ఆరె కవిత, కంకణాల రాజేశ్వర్, సంతపురి చంద్రశేఖర్, బొదిరె అశోక్, మేష రాజేశ్వర్, కొండుక ప్రకాష్, పండర్కర్ అమర్ రావు, ధర్ల బాబుల్ ఉపాధ్యాయులను సన్మానించారు. పాత గురువుల ఆశీర్వాదాలు పొందారు. పాత విద్యార్థులందరూ వారు చేస్తున్న వివిధ హోదాలతో సంబంధం లేకుండా కుల మత రహితంగా ఒకటిగా వేడుక నిర్వహించడం ప్రశంసనీయం. ఒకరికొకరు పలకరించుకొంటూ ఎంతో ఆత్మీయంగా గడిపిన మధుర క్షణాలు ప్రతి ఒక్కరి హృదయాలలో హత్తుకున్నాయి. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనాటి ఉపాధ్యాయుల బోధనలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ప్రతినిధులు సుంకరి సురేష్, యాదగిరి వంశీ, కాశర్ల వినోద్, తోట సతీష్, వాక మహేష్, పాకాల రవి, గంగం నరేష్, నీలం తుకారం, దయ్యి అనిల్, అరె సంతోష్, తిరునగరి రాకేష్ పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ


మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో శుక్రవారం పూర్తి చేశారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జనరల్ అబ్జర్వర్ ఎలిస్ వజ్ ఆర్ ర్యాండమైజేషన్‌ను నిశితంగా పరిశీలించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓపీఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్‌తో పోలింగ్ నిర్వహణపై మొదటి విడత శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. మే 1, 2 తేదీల్లో రెండవ విడత శిక్షణకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అబ్జర్వర్ దృష్టికి తెచ్చారు. రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని, పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బంది ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు. అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఎన్ ఐ సి అధికారి రవికుమార్, ఆర్డీఓ రాజాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ర్యాంకులు సైతం కాకతీయకే

జెఈఈ మెయిన్స్‌లో 17 మంది విద్యార్థులకు ర్యాంకులు


ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానించిన యాజమాన్యం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జెఈఈ మెయిన్స్‌లో 17 మంది విద్యార్థులు 90శాతం సాధించారని, జాతీయ స్థాయి ర్యాంకులు సైతం కాకతీయకి సొంతమని కళాశాల యాజమాన్యం అన్నారు. గురువారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఇంటర్‌తోపాటు తొలి ప్రయత్నంలోనే జాతీయస్థాయి ఆల్ ఇండియా ర్యాంకులలో 90శాతం పర్సంటైల్ సాధించిన 17 మంది కాకతీయ విద్యార్థులను రిటైర్డ్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి లోకం రఘురాజ్, డైరెక్టర్ రామోజీరావు, సిహెచ్.రాజా, రణదీష్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా రామోజీరావు, తేజస్విని, రాజా మాట్లాడుతూ.. గురువారం విడుదలైన జేఈఈ మెయిన్స్‌లో 17 మంది విద్యార్థులు 90శాతం పైగా పర్సంటేజ్ సాధించి జిల్లాకి గర్వకారణంగా నిలిచారని అన్నారు. నిత్యం అనుభవజ్ఞులైన అధ్యాపక బృందాన్ని పర్యవేక్షణ చేస్తూ అనునిత్యం శ్రమించడం వల్లనే ఈ విజయం సాధించగలిగామని అన్నారు. మహానగరాలకు దీటుగా అతి తక్కువ ఫీజులతో తల్లిదండ్రులు కన్నా కలలను సాకారం చేయడం చాలా ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. మా కళాశాలలో చదివిన విద్యార్థులు మిన్హాజ్ ఏఐఆర్ 1051 ర్యాంక్‌తోపాటు 99.68 పర్సంటేజ్, ఎం. సుప్రీత్ ఏఐఆర్ 2092 ర్యాంకుతోపాటు 99.41 శాతం పర్సంటేజ్, ఎం.శివ ప్రతమ్ ఏఐఆర్ ర్యాంక్ 2910 ర్యాంకుతోపాటు 99.22 శాతం, మల్లిక్ ఏఐఆర్ ర్యాంక్ 7167 ర్యాంకుతోపాటు 98.30 శాతం, హాది ఏఐఆర్ 7167 ర్యాంకుతోపాటు 98.22 శాతం పర్సంటేజ్ సాధించారని వివరించారు.

అధ్యాపకుల పర్యవేక్షణలో శిక్షణ
విద్యార్థి ఎం. సుప్రీత్

నిజామాబాద్ కాకతీయ కళాశాలలు ఎంపీసీ గ్రూపులో చదువుతూ జెఈఈ మెయిన్స్ పరీక్షల కోసం అధ్యాపకుల పర్యవేక్షణలో శిక్షణ పొందడంతోనే నాకు 99.41 శాతం తో పాటు ఏఐఆర్ 2092 ర్యాంకు సాధించానని అన్నారు. ఈ ర్యాంకు సాధించడం ఆనందంగా ఉది. కాకతీయలో విద్యావిధానం బాగుంది. హైదరాబాద్ లాంటి కళాశాలలో చదివిన వారికి నేను సాధించిన ర్యాంకులు రాలేదు. నాకు ర్యాంకు రావడంతో చూస్తుంటే కాకతీయ విద్యా సంస్థల యాజమాన్యం డైరెక్టర్ల కృషి ఎంతో ఉంది.

సందేహాలు నివృత్తి చేయడంతోనే మంచి మార్కులు
విద్యార్థి మిన్హాజ్

జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో 99.68 శాతంతోపాటు ఆల్ ఇండియా ర్యాంక్ 1051 సాధించడం సంతోషంగా ఉందని, మా కళాశాలలో పక్క ప్రణాళికతో ప్రతిరోజు అనుభవజ్ఞులైన అధ్యాపకులు, యాజమాన్యం, డైరెక్టర్ల పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు సందేహాల నివృత్తి చేయడంతో ఈ విజయం సాధించగలిగామని అన్నారు. ఐపీఈలో 1000 మార్కులకు గాను 934 మార్కులు సాధించడం నాకు, నాతల్లిదండ్రులకు చాలా సంతోషాన్ని కలిగించింది. కాకతీయ యాజమాన్యానికి ధన్యవాదాలు.

టాప్ నీట్ కళాశాలలో సీటు సంపాదిస్తా
విద్యార్థి ఏ. మల్లిక్

ఎంపీసీ గ్రూపులో ఐఐటి నీట్ అకాడమీలో చదివాను. జేఈఈ మెయిన్స్ లో 98.30 శాతం. మార్కులతో పాటు ఆల్ ఇండియా ర్యాంక్ 7167 సాధించాను. ఈ కళాశాలలో చదవడం వల్లనే సాధ్యమైంది. భవిష్యత్తులో టాప్ నీట్ కళాశాలలో సీటు సంపాదిస్తా.

అనుభవజ్ఞులైన అధ్యాపకులవల్లే ర్యాంకులు
విద్యార్థి హాది

కాకతీయ ఐఐటి నీట్ అకాడమీ నందు ఎంపీసీ గ్రూపులో జాయిన్ అయ్యాను. జేఈఈ మెయిన్స్ ఫలితాలలో నాకు 98.22 పర్సంటేల్‌తోపాటు ఆల్ ఇండియా ర్యాంక్ 7167 సాధించగలిగాను. పాఠశాల విద్యను కూడా ఇదే కాకతీయలో కేటీఎస్‌లో చదవడం వల్ల విద్యాభివృద్ధికి ఎంతో దోహద పడింది. కేటీఎస్ పాఠశాలలు ఐఐటి మెడికల్ ఫౌండేషన్, శిక్షణ ప్రతిరోజు అందించడంతోపాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్య బోధన చేయడం వల్లనే ర్యాంకులు సాధించడం సులభం అవుతుంది. డైరెక్టర్లు ఐఐటిఐఏఎస్ సిహెచ్ రామోజీరావు, సిహెచ్ తేజస్విని పర్యవేక్షణలో పక్క ప్రణాళిక అమలు చేయడం వల్లనే ఈరోజు ఈ పర్సంటేల్ సాధించాను. ఐపిఈ లో 1000 మార్కులకు గాను 958 మార్కులు సాధించడం సంతోషంగా ఉంది.

హామీలను కచ్చితంగా అమలు చేస్తాం

మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మార చంద్రమోహన్


మాట్లాడుతున్న గ్రంథాలయ మాజీ చైర్మెన్ మార చంద్రమోహన్

నవతెలంగాణ-ఆర్మూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మార చంద్రమోహన్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి అన్నారు. మండలంలోని ఫతేపూర్, సుర్బిర్యాల్ గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తాడిపత్రి జీవన్ రెడ్డి గెలిపించాలని కోరుతూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీల్లో వంద రోజులలోనే నాలుగు గ్యారెంటీలను పూర్తి చేశామని తెలిపారు. రానున్న రోజుల్లో మిగతా రెండు గ్యారెంటీలను కూడా పూర్తి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని, రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన మొట్టమొదటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రైతులకే కాకుండా గృహ అవసరాల కోసం వినియోగించే పేద, మధ్య, తరగతి కుటుంబాలకు కూడా 200 యూనిట్లు వాడుకునే వారికి కరెంటు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. సిలిండర్ 500 రూపాయలకే ఇస్తున్నామని, రానున్న రోజుల్లో నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3500 ఇండ్లు శాంక్షన్ చేస్తారని అన్నారు. గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని చెబుతూ ఫతేపూర్, కోమన్‌పల్లి, సుర్బిరియల్ గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ కింద రోడ్లు డ్రైనేజీలకు అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు బడ్జెట్ శాంక్షన్ చేసిందని చెప్పారు. చిట్టాపూర్ మెయిన్ రోడ్డు నుండి ఫతేపూర్ సుర్బిర్యాల్, కోమనపల్లి గంగ వరకు రోడ్డు వేయించామని అన్నారు. ఫతేపూర్, కోమన్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీ నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. కార్యక్రమంలో జిల్లా డిసిఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ పత్తేపూర్ శ్రావణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జీవన్, కోమన్‌పల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్, ఫతేపూర్ సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | ఏప్రిల్ 27 2024 | www.navatelangana.com

ఇంటర్ ప్రథమ ఎంపీసీలో రాష్ట్రస్థాయి ర్యాంకు



నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగళ్‌పహాడ్ గ్రామానికి చెందిన దెగ్లూర్ పోశెట్టి, విజయలక్ష్మి దంపతుల కుమార్తె రోషిణి అనే బాలిక ఎంపీసీ మొదటి సంవత్సర పరీక్ష ఫలితాల్లో 470 మార్కుల గాను 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు పొందారు. రోషిని హైదరాబాద్‌లోని ఇంపాల్స్ కాలేజీలో విద్యను కొనసాగిస్తోంది. ఇటీవల విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్ష ఫలితాల్లో రోషిణి, రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం పట్ల మంగళ్ పహాడ్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-నిజాంసాగర్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం శంకరంపేటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించే జన జాతర సభకు నిజాంసాగర్ మండల కేంద్రం నుంచి భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీపై ఎవరెన్ని బూటకపు మాటలు చెప్పినా ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. తెలంగాణలో మార్పు మొదలైందని అది ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చీకోటి ప్రదీప్, గొల్ల హనుమంతు, ఒంటరి శ్రీనివాస్‌రెడ్డి, బింగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పున్నరాజేశ్వర్

- త్వరలో 2000 మంది చేరికతో భారీ సభ

నవతెలంగాణ-కామారెడ్డి

మాజీ మార్కెట్ కమిటీ, మాజీ గ్రంథాలయ చైర్మన్, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పున్న రాజేశ్వర్ తన అనుచరులు సూర్యం, నితేష్ నాని, తమ అనుచరులతో కలిసి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. త్వరలో నియోజకవర్గంలోని రెండు వేల మందిని కాంగ్రెస్ పార్టీలో చేర్చి భారీ సభ ఏర్పాటు చేయనున్నట్లు పున్న రాజేశ్వర్ అన్నారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వివరించారు. రాబోయే రోజుల్లో జహీరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం కోసం అందరూ ఒక్కతాటిపై ఉండి కష్టపడాలన్నారు. పది సంవత్సరాల తర్వాత కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టి ప్రజల్లోకి వస్తున్నారనీ, ఇప్పుడు ఆయనకు రాష్ట్రంలో కన్నీళ్లు తప్ప ఏమి దొరకవని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసి 80వేల పుస్తకాలు చదివి లక్ష కోట్ల అవినీతి చేసిన పెద్ద మనిషికి కాంగ్రెస్ కార్యకర్తల దెబ్బకు రోడ్డుపై పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు కాకముందే కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీల్లో ఐదు అమలు చేసిందని వివరించారు. గత ప్రభుత్వం రైతుబంధు రైతుల ఖాతాలో వేయడానికి 10 నెలల సమయం తీసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తల దెబ్బకు బిఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ అభ్యర్థులు దొరకలేదన్నారు. దేశంలో కూడా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సమానత్వ పరిపాలన అందుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస శ్రీనివాసరావు, కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్, నాయకులు గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, గూడెం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న షబ్బీర్ అలీ

కామారెడ్డి పట్టణంలో వేద గ్యాస్ట్రో ఆసుపత్రిని ప్రారంభించిన షబ్బీర్ అలీ..

కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ వేద గ్యాస్ట్రో ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. అత్యాధునిక వైద్య సదుపాయాలతో కామారెడ్డి పట్టణంలో ఆస్పత్రికి అందుబాటులోకి తీసుకువచ్చిన వేదా హాస్పిటల్స్‌ను తన చేతుల మీదు గా ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. హాస్పిటల్‌లో పేద రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్సలను అతి తక్కువ ధరలో అందించి సేవ చేయాలని వైద్యులను కోరారు. ఈ ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు, నాయకులు గూడెం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవన్‌రెడ్డిని గెలిపించాలి

- ఉపాధి కూలీలకు గ్యారెంటీ కార్డులతో కాంగ్రెస్ విస్తృత ప్రచారం



అవగాహన కల్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రెంజల్

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు టి.జీవన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ కోరారు. శుక్రవారం మండలంలోని కళ్యాపూర్, కూనేపల్లి గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలతో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాల వివరిస్తూ రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు లక్ష రూపాయలు ఇవ్వడానికి గ్యారెంటీ కార్డులో చేర్చడం జరిగిందన్నారు. దేశంలో హస్తంతోనే మార్పు సాధ్యమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యువ న్యాయం, నారీ న్యాయం, రైతు న్యాయం, శ్రామిక న్యాయం, సామాజిక న్యాయం గ్యారెంటీ కార్డుల పొందుపరిచిన వాటిని తూచా తప్పకుండా అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జాతీయ ఉపాధి కూలీలతో సహా దేశవ్యాప్తంగా కార్మికులందరికీ జాతీయ రోజువారి కనీస వేతనం రూ.400 ఇవ్వనున్నట్లు ఆయన తెలియజేశారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం రెండు లక్షల లోపు రుణమాఫీ ఉన్న రైతులందరికీ మాఫీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జి.సాయిరెడ్డి, సిహెచ్.రాములు, ధనుంజయ్, జావీద్ ఉద్దీన్, గియా సోదిన్, ఎమ్మెస్ రమేష్‌కుమార్, సురేష్, మోహన్, సాయినాథ్, నీరేడి సాయిలు, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్ రాజు, బి.రవి, వెంకటి, వేణు, అజ్మత్, గైని కిరణ్, శంషొద్దీన్, సోక్కుల సాయిలు, ఎల్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జలాల్‌పూర్ నుంచి శంకరంపేటకు బయలుదేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

నవతెలంగాణ-వర్ని

పెద్ద శంకరంపేట్‌లో సీఎం రేవంత్ రెడ్డి మహాజన సభకు ఉమ్మడి వర్ని మండలంలోని పలు గ్రామాల నాయకులు, ప్రజలు భారీ ఎత్తున బస్సులలో సభకు తరలివెళ్లారు.

రోడ్డు ప్రమాదంలో మద్దికుంట యువకుడు మృతి

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన చొక్కి వెంకటేష్ (26) శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై వెళుతూ, మహారాష్ట్రలోని నాందేడ్ సమీపంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి పడి మృతి చెందాడు. మృతి పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కన్నీరుమున్నీరయ్యారు.

పీజీ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలల పీజీ పరీక్షలు నాల్గవ రోజు ప్రశాంతంగా జరిగాయనిఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం జరిగిన ఎంబీఏ, ఎంసీఏ నాలుగవ సెమిస్టర్, ఐఎంబీఏ పదవ సెమిస్టర్ ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎమ్ ఒకటవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలకు 355మంది విద్యార్థులకు గాను 331మంది హైర్హాజరయ్యారు.

కుక్కల దాడిలో గొర్రె పిల్లల మృత్యువాత

నవతెలంగాణ-తలమడుగు

కుక్కల దాడిలో 15 గొర్రె పిల్లలు మృతి చెందిన సంఘటన మండలంలోని దేవాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గొర్రెల కాపరి, యజమాని గంగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి గొర్రెల యజమాని గంగారెడ్డి ఎప్పటిలాగా తమ గొర్రె మందను తీసుకొని అటవీ ప్రాంతంలో మేపుకొని గురువారం సాయంత్రం ఇంటికి తీసుకువచ్చి పాకలో ఉంచగా, ఊర కుక్కలు పాకలో చొరబడి 15 గొర్రె పిల్లలను చంపేశాయి. వాటి విలువ దాదాపు రూ.50 వేల వరకు ఉంటుందని తెలిపారు. పశువైద్యాధికారి దూద్‌రాం సమాచారాన్ని అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని గొర్రె పిల్లలను పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్టు ధృవీకరించారు. వాటి విలువ రూ.50 వేల వరకు ఉంటుందని డాక్టర్ తెలిపారు. అనంతరం గొర్రె పిల్లలను పోస్టుమార్టం నిర్వహించారు. యజమాని తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మానుకోవాలి

నవతెలంగాణ-లింగంపేట్

కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ విమర్శించడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచించారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల్లో సురేందర్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొంది డబ్బులకు అమ్ముడుపోయి అభివృద్ధి పేరిట బీఆర్ఎస్ పార్టీలో చేరారని వారు విమర్శించారు. పార్టీ నుంచి గెలుపొందిన వ్యక్తి పార్టీని విమర్శించడం సరికాదన్నారు. మండల కేంద్రంలో మత్తడిపోచమ్మ ఆలయానికి నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించి ఆదరా బాదరాగా శిలాఫలకం వేశారని వారు విమర్శించారు. మత్తడిపోచమ్మ ఆలయానికి రహదారి నిర్మాణం కోసం రెండు కోట్ల 80 లక్షలు మంజూరు చేసినట్లు ప్రకటించినప్పటికీ అధికారులు మాత్రం ఎలాంటి నిధులు లేవని ప్రకటించడం ఆయన పనితనానికి నిదర్శనమని తెలిపారు. శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ వెలవడుతున్న నేపథ్యంలో మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదరాబాదరగా శిలాఫలకాలు వేశారని అభివృద్ధి పనులు మాత్రం ప్రారంభం కాలేదన్నారు. పనుల కోసం వేసిన శిలాఫలకాలు దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ నయీం, కిరణ్ ప్రసాద్‌గౌడ్, ఖయ్యూం, నగేష్, రాజయ్య, నోమన్, వినోద్, రామకృష్ణగౌడ్, పీర్‌సింగ్, భైరయ్య తదితరులున్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్ సాధించిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-సదాశివనగర్

రాష్ట్రంలో ఇంటర్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు సాధించిన కంచర్ల అఖిల అనే విద్యార్థిని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఘనంగా సన్మానించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన అఖిల గత రెండు రోజుల క్రితం వెల్లడించిన ఇంటర్ ఫలితాలు బైపిసిలో 990 మార్కులు సాధించి రాష్ట్రంలో మూడో స్థానం సాధించింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ అమ్మాయిని అభినందిస్తూ సన్మానించారు. గతంలో ఈ విద్యార్థిని అనారోగ్యానికి గురైతే చికిత్స కోసం ఆమె కుటుంబ సభ్యులు అప్పటి ఎమ్మెల్యే సురేందర్‌ను కలిశారు. వెంటనే స్పందించి మెరుగైన చికిత్స కోసం అయ్యేఖర్చును మాజీ ఎమ్మెల్సీ కవిత ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించి వైద్య సేవలు అందించారు. అనారోగ్యంతో ఉన్న బాలిక ఆరోగ్యం మెరుగై ఇంటర్లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించడం పట్ల మాజీ ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బొంపల్లి మహేందర్‌రెడ్డి, స్థానిక జెడ్పీటీసీ నరసింహులు, మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు సాయగౌడ్, గైని రమేష్, బాల్‌రెడ్డి, లింగాల శ్రీనివాస్, ఆ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్, సాయగౌడ్‌తో పాటు పలువురు నాయకులు కపిల్‌రెడ్డి, నర్సింలు, మహిపాల్‌రెడ్డి, మంగారెడ్డి, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

నిరుద్యోగులను మోసం చేసిన మోడీని గద్దె దించాలి

- విద్యార్థులకు పిలుపునిచ్చిన ఎన్ఎస్ యుఐ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల బయట మొహబ్బత్ కి దుకాణ్ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యువ న్యాయ గ్యారంటీలను తెలియజేసి వారిని రిజిస్టర్ చేశారు. ఈ సందర్భంగా వేణు రాజ్ విద్యార్థులతో మాట్లాడుతూ పది సంవత్సరాలలో కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచిందని అన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులు దులుపుకున్నారని, కనీసం ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహించి వాటి ద్వారా అయినా ఉద్యోగాలు కల్పించాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ బడా బాబులకు దేశాన్ని దోచిపెట్టె ఉద్దేశంతో కేవలం అంబానీ ఆదాన్ని ఇలాంటి కంపెనీలకే అన్ని రాయితీలు కల్పిస్తూ ప్రభుత్వ సంస్థలను వారికి ధారా దత్తం చేసి ప్రైవేట్ రంగాలను కూడా కుదేలు చేశారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు లేక దేశంలో నిరుద్యోగిత రేటు తారస్థాయికి చేరుతుందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో నిరుద్యోగులకు ఆకలి కేకలు తప్పవని ఆయన సూచించారు. కాబట్టి చదువుకునే యువత, చదువు పూర్తయి ఉద్యోగ వేటలో ఉన్న విద్యార్థి నిరుద్యోగ మిత్రులు మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కంకణం కట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. యువతలో విద్వేషం నింపి వారిని ఇతర మతాల పైకి ఉసిగొలపడం కాదని బిజెపికి నిజంగా దేశ యువత పట్ల చిత్తశుద్ధి ఉంటే గత కాంగ్రెస్ ప్రభుత్వం లో లాగా ఐఐటీలు ఐఐఎం లు ఎన్ఐటీలు కేంద్రీయ విశ్వవిద్యాలయాలతోపాటు పరిశోధన సంస్థలు తెరవాలని వాటి ద్వారా మాత్రమే యువతకు విద్యా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యువత మరియు నిరుద్యోగులు మద్దతు తెలపాలని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఐదు యువ న్యాయ గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. అనంతరం ఐదు యువ న్యాయ గ్యారంటీల ప్లకార్డులను విద్యార్థులతో కలిసి ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ నాయకులు, వంశీ, శివ, రాజేష్, నిఖిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వేణురాజ్

సివిల్ ర్యాంకర్ శుభంకు సన్మానం

నవతెలంగాణ-ఉట్నూర్

ఇటీవల వెలువడిన సివిల్స్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించిన ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ గ్రామానికి చెందిన రేకులవార్ శుభంను ఆయన తండ్రి రేకులవార్ సత్యనారాయణను శుక్రవారం పట్టణంలోని సన్‌షైన్ పాఠశాలలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించి తల్లీతండ్రుల పేర్లను నిలబెట్టావని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సోయా పంట పరిశీలన

నవతెలంగాణ-తాంసి

మండలంలోని వడ్డాడి గ్రామానికి చెందిన రైతులు వేసవి కాలంలో పండించే పంటలో భాగంగా సోయాబీన్ పంటలను సాగు చేయడం జరిగింది. ప్రముఖ కంపెనీకి చెందిన గాయత్రీ సీడ్స్ పేరుతో గల సోయా విత్తనాలను కొనుగోలు చేసి, జనవరిలో చేనులో వేసుకున్నారు. ఏప్రిల్ వరకు కాత కాయలేదు, కంపెనీ ప్రతినిధులను విచారించగా వారి నుంచి ఎటువంటి సమాధానం రాకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారుల సమాచారం అందించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సోయాబీన్ పంట చేనును రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు వేసిన విత్తనాలను ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించి, రైతులకు నష్టపరిహారం అందే విధంగా చూస్తామని అన్నారు. వారి వెంట మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రైతులు ఉన్నారు.

రూ.1.90లక్షల నగదు పట్టివేత

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని చించోలి(బి) ఎక్స్ రోడ్డు వద్ద శుక్రవారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో బొరిగామ్ నుంచి నిర్మల్ వైపు వెళ్తున్న బోరిగామ్ గ్రామానికి చెందిన పత్తిరెడ్డి పోతారెడ్డి వాహనంలో రూ.1.90 లక్షల ఎలాంటి ధృవ పత్రాలు లేకుండా తీసుకెళుతున్న నగదును ఎస్సై చంద్రమోహన్ పట్టుకున్నట్టు తెలిపారు. ఆ నగదును నిర్మల్ కలెక్టరేట్ గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్టు ఎస్సై తెలిపారు. ఈ తనిఖీల్లో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని లింగుగూడ, దార్‌లొద్ది గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని ఇంటింటికీ నిర్వహించి, కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ నాయకులు కుమ్ర రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మెస్రం పరమేశ్వర్, మాజీ సర్పంచులు సిడం లక్ష్మణ్, దుర్వ రాంచందర్, కొడప మాధవ్, మరప రాంచందర్, పీఏసీఎస్ డైరెక్టర్ సిడం గణపతి, మోతీరాం పాల్గొన్నారు.

మేడేను ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఇచ్చోడ

ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. భవన నిర్మాణ సంఘం మండలాధ్యక్షుడు గొలుసుల లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం ఇచ్చోడ మండల కేంద్రంలో మేడేకు సంబంధించిన గోడపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 138 మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి వెళ్లేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య, భవననిర్మాణ కార్మికులు బొజ్జ రాజకుమార్, గోపి, శివకుమార్, లక్ష్మణ్, రాంజీ, గురువయ్య పాల్గొన్నారు.

వేతనాలు రావనే అపోహలొద్దు

నవతెలంగాణ-నేరడిగొండ

వేతనాలు రావనే అపోహలో పడొద్దని ఎంపీడీఓ రాజ్‌వీర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కొరిటికల్(బి) గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజ్‌వీర్ మాట్లాడుతూ ఇంతకు ముందు పనిచేసిన వేతనాలు కొంచెం లేటయ్యాయని ఇప్పుడు అలా జరుగడం లేదని అన్నారు. పనిచేసిన వారంలోగా కూలీ డబ్బులు వస్తున్నాయని అన్నారు. ఉపాధి హామీ జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ పనులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

రైలుతోపాటు పలు వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-తలమడుగు

మండలంలో రైలుతో పాటు పలు వాహనాలను శుక్రవారం ఎస్సై ధనశ్రీ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు చేపట్టినట్టు ఎస్సై తెలిపారు. కోసాయి రైల్వే స్టేషన్ నుంచి భోగిలను తనిఖీ చేసుకుంటూ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ వరకు అన్ని భోగిలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేశారు. మహారాష్ట్ర నుంచి అక్రమంగా దేశీదారు, మద్యం రవాణా కాకుండా గట్టి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో ప్రచారానికి వచ్చిన బీఆర్ఎస్ వాహనాన్ని తనిఖీ నిర్వహించారు. ఎంతటి వ్యక్తులైన సరే ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సై వెంట పోలీస్ సిబ్బంది అశోక్, రామ్‌రెడ్డి, ప్రహ్లద్, ప్రభాకర్ ఏఆర్ కానిస్టేబుల్ ఉన్నారు.

రూ.98వేల 600 నగదు స్వాధీనం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.98వేల 600 నగదును మావల పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల సందర్భంగా శుక్రవారం మావల బైపాస్ వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇంద్రవెల్లికి చెందిన కల్లూరి అశ్విన్‌ను తనిఖీ చేయగా రూ.98వేల 600 నగదు లభించినట్టు మావల ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు. రూ.50 వేలకు పైగా నగదు తీసుకెళ్లేటప్పుడు దానికి సంబంధించిన పూర్తి ఆధారాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. లేనట్లయితే స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు.

రేపు ఆదివాసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఈనెల 28న కేంద్ర ప్రభుత్వ గిరిజన విధానాలు-ఆదివాసులపై ప్రభావం అనే అంశంపై ఆదివాసీ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉయిక విష్ణు పూసం సచిన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ఆదివాసీ సంఘాలు, పటేల్లు, రాయి సెంటర్ సార్మేడిలు, యువజన సంఘాలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ పరిశీలన

ఎంపీడీఓ రాజ్‌వీర్

నవతెలంగాణ-నేరడిగొండ

ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీఓ రాజ్‌వీర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఎల్ఓలు ఓటరు స్లిప్పులను సక్రమంగా పంచాలని అన్నారు. ఇంట్లోని చిన్న పిల్లలకు ఓటరు స్లిప్పులను ఇవ్వద్దొన్నారు. ఇంటి పక్కవారికి కూడ ఇవ్వదని బీఎల్ఓలకు సూచించారు. సంబంధిత వ్యక్తులకు మాత్రమే ఓటరు స్లిప్పులను అందజేయాలన్నారు. వారు లేకపోతే మరుసటి రోజు ఇవ్వాలని అన్నారు. అ స్లిప్పుల పంపిణీని ఇంటింటికీ వెళ్లి పరిశీలించారు.

ప్రచార రథాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి జోగు రామన్న

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మోసపూరిత మాటలతో ప్రజలను నమ్మించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపీ ఎన్నికలలో ప్రజలే తమ ఓట్లతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నరని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మొదట దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, రథాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి దుర్గానగర్‌లో ఓటర్లను కలిసి ఆత్మీయంగా పలుకరించారు. కారు గుర్తుకు ఓటేయాలని కాలనీ వాసులను కోరారు.